

# నవభూమి వరంగల్

అనుబంధం

10 ఏప్రిల్,2025 గురువారం పేజీలు:6

www.epaper.navabhoomi.in


## పోషణ్ అభియాన్-పోషణా పక్షం 2025 కార్యక్రమాన్ని

# విజయవంతం చేయాలి




జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ నవభూమి ప్రతినిది ఏప్రియల్ 9** ప్రతి అంగన్వాడీ కేంద్రంలో చేపట్టే పోషణ్ అభియాన్ కింద పోషణా పక్షం 2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు. బుధవారం, సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మహిళలు, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధ్యక్షతన ఐసీడీఎస్ సూపర్వైజర్లు,సీడీపీఓలకు పోషణ్ అభియాన్ పోషణాపక్షం2025కార్యకమంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,. ఈనెల8వ తేదీ నుంచి 22 వరకు ఈపోషణ్ అభియాన్ పోషణాపక్షం2025కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈపోషణా పక్షం ప్రాముఖ్యతపై ప్రతిఒక్కరికిఅవగాహన కల్పించాలన్నారు. 8నుంచి22వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. దీనిపైయాక్షన్ ప్లాన్ రూపొందించాలని, గ్రామ, మండల స్థాయిలో సంబంధితశాఖల సమన్వయంతో సమావేశాలు నిర్వహించాలని, ఇందులో భాగంగా అంగన్వాడీ చిన్నారుల బరువు, ఎత్తు కొలతలను పరిశీలించి, రోజూ వారీగా నివేదికను అందించాలన్నారు, గర్భిణీ స్త్రీల బరువులు తీయడం, తక్కువ బరువు ఉన్న పిల్లలను ఆర్బీఎస్కే బృందాలుగుర్తించాలని, తల్లిపాల విశిష్టత, రక్తహీనత, పిల్లలకు ఇచ్చే వ్యాక్సిన్ లపై సమావేశంలో చర్చించి, అవగాహన కల్పించాలని ఆదేశించారు. అలాగే ప్రతి అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు చేతుల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించి, అవగాహన కల్పించాలని, ప్రతిరోజూ పూర్తి నివేదికను సమర్పించాలని సూచించారు. ఆశాలు, ఏఎన్ఎంలు సామ్, మామ్ కింద ఉన్న చిన్నారుల ఇళ్లను సందర్శించి, పిల్లలతల్లిదండ్రులకుతాగునీరు, చేతుల శుభ్రత, పారిశుద్ధ్యం, న్యూట్రిషన్ పై అవగాహన కల్పించాలన్నారు. రక్తహీనత పై మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యలక్ష్మి కింద బాలింతలకు, గర్భిణీలకు పౌష్టికాహారం పట్ల అవగాహనకల్పించాలన్నారు. ఈఅంశాల మేరకు వ్యాయామం, పోషణ జాతర, పండ్లు, కూర గాయల దినోత్సవం, ర్యాలీ చేపట్టాలని, విద్యార్థులకు వ్యాసరచన, ప్రహేలిక (క్విజ్) పోటీలను నిర్వహించాలని అన్నారు. ప్లాస్టిక్వాడకాన్ని నిషేధించాలని, అందుకు తగ్గట్లు కార్యా చరణ ప్రణాళికను సిద్ధం చేయాలని,పిల్లల,మహిళా సంరక్షణపై అవగాహన కల్పించాలన్నారు. సెక్టార్ స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని, ఈ కార్యక్రమాన్ని వైద్య, విద్యా, ఆర్బీఎస్కే లు, పంచాయతీ కార్యదర్శులు అందరూ కలిసి సమన్వయంతో పని చేసి, ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని తెలిపారు. అనంతరం పోషణ్ అభియాన్ - పోషణా పక్షం 2025 గోడ పత్రికలను సంబంధిత అధికారులతో కలిసిఆవిష్కరించారు. అదేవిధంగాపోషణపై ప్రతిజ్ఞచేశారు. ఈకార్యక్రమంలోజిల్లాసంక్షేమ అధికారి ఫ్లోరెన్స్,డీఏఓ రామారావునాయక్, డీఎస్సీడీఓ విక్రమ్,డీఎంహెచ్ఓమల్లిఖార్జున్ రావు,డీఈఓ రమేష్, డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీదేవి, ప్రోగ్రామింగ్ అధికారి రవీందర్ గౌడ్, పోషణ్ అభియాన్ జిల్లాకో-ఆర్డినేటర్ రాజ శేఖర్ రెడ్డి, సిడిపిఓలు రమాదేవి,సత్యవాణి, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, పోషణ్ అభియాన్ సిబ్బంది, మిషన్ శక్తి జిల్లా కో-ఆర్డినేటర్ శారద, సిబ్బంది, ఆరోగ్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు

# అత్యంత కీలకమైన ప్రాధాన్యత





## మహాత్మాగాంధీ,అంబేద్కర్‌ల రాజ్యాంగాలను

# గౌరవించుదాం

◆ కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి





**కాటారం,ఏప్రిల్ 9 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలంలోని ఆదివారంపేట,గుమ్మల్లపెల్లి, ఒడిపిలవంచ గ్రామాలలో ఏఐసీసీ ,టీపీసిసి ఆదేశాల మేరకు బుధవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచన మేరకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించారు. గ్రామ వీధుల్లో తిరుగుతూ జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ యొక్క సందేశం ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,మంథని నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీమల సందీప్,మాజీ సర్పంచులు అంగజాల అశోక్,చీర్ల తిరుపతి రెడ్డి,వొన్న వంశ వర్ధన్ రావు లు,మాజీ ఎంపీటీసీ జాడి మహేశ్వరి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొట్టే ప్రభాకర్,కొట్టే శ్రీహరి,జూకంటి రమేష్,కొండేటి నితిన్ కుమార్,తిరుపతి రెడ్డి, పసుల మొగిలి,అయిత శకుంతల,ఎస్సీ సెల్ నాయకులు,ఎస్టీ సెల్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకురాలు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# పేదల కడుపు నింపేందుకే సన్నబియ్యం పంపిణీ



## జనగామ మున్సిపాలిటీని అందంగా తీర్చిదిద్దుతాం

### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్



**జనగామ నవభూమి ప్రతినిది ఏప్రియల్9** జనగామ మున్సిపాలిటీని అందంగా తీర్చి దిద్దేందుకు మున్సిపల్ అధికారులతో ఆదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ బుధవారం ఉదయం పట్టణంలో పర్యటించి పలు ప్రాంతాలను గుర్తించారు.ఆయాప్రాంతాలలో చేపట్టబోయే అభివృద్ధి పనులనుసంబంధిత అధికారులతో పరిశీలించారు. పట్టణానికి నలువైపుల ఉన్న ప్రాంతాల అభివృద్ధిపై ప్రధానంగా దృష్టి పెట్టారు. పెరుగుతున్న అవసరాలు, జనాభా కనుగుణంగా జంక్షన్ లను అభివృద్ధి పరుస్తూ రహదారుల విస్తరణకు చర్యలు తీసుకోనున్నారు.ముందుగా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న బతుకమ్మ కుంట రహదారి సెంటర్ ను పరిశీలించారు. అదేవిధంగా ట్రాఫిక్ కంట్రోల్ రూమ్, బస్ స్టాండ్ నుండి హన్మకొండ వెళ్లే రోడ్, నెహ్రు పార్క్, రోడ్లు భవనాలు శాఖ అతిధి గృహం, జనగామ పట్టణం నుండి హైదరాబాద్ వెళ్లే రహదారి ప్రాంతాలను సందర్శించిజంక్షన్లను పరిశీలించారు.సదరు ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించి ప్రతిపాదనలు అందించాలన్నారు.అదనపు కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సహాయ ఇంజనీర్ మహిపాల్ ఉన్నారు.

## కాటారంలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలి

### డివైఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్

**కాటారం,ఏప్రిల్ 9 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంగా వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని బుధవారం రోజున ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డివైఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ అన్నాడు.కాటారం మండలానికి ఆనుకొని ఐదు మండలాలు ఉన్నాయని,ఐదు మండలాల గాను 1,25,000 జనాభా ఉందని అత్యవసర పరిస్థితి ఏర్పడితే భూపాలపల్లి వంద పడకల ఆసుపత్రికి, తప్పితే హనుమకొండ లాంటి పట్టణ ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుందని,గర్భిణీ స్త్రీలైతే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నాడు. ఈ ఐదు మండలాల్లో సామాన్య పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ఉంటున్నారని కొన్నిసార్లు హాస్పిటల్ తరలించే లోపే ప్రాణాలు పోయే సందర్భాలు ఉన్నాయని,కావున కాటారం కేంద్రంగా ఐసీయూ,మ్యాటర్నిటీ,డయాలసిస్ వంటి అత్యవసర విభాగాలు,24/7 అంబులెన్స్ సేవలు ,స్థానిక యువతకు వైద్య రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా కాటారం కేంద్రంగా వంద పడగల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరారు.దీనివల్ల వ్యాపార కేంద్రంగా కాటారం సబ్ డివిజన్ అభివృద్ధి చెందుతుందని మంత్రి శ్రీధర్ బాబు,జిల్లా అధికారులు దీనిపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరాడు.లేని పక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో 100 పడకల ఆసుపత్రి కోసం పోరాట కార్యచరణను రూపొందిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భూక్య నవీన్,జిల్లా ఉపాధ్యక్షులు అంబాల స్వర్ణలత,బంద్ సుజాత,గుడికందుల దేవేందర్,జిల్లా కమిటీ సభ్యులు తోట జ్ఞానేశ్వరి, బుర్ర స్వాతి,అజ్మీర సరిత,గడ్డం భాస్కర్ లతో పాటు పాల్గొన్నారు.



## దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు

# అత్యంత కీలకమైన ప్రాధాన్యత

- ◆ మాజీఉపముఖ్యమంత్రి ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి



**జనగామ నవభూమి ప్రతినిది ఏప్రియల్9** దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు అత్యంత కీలకమైన ప్రాధాన్యత పరిధిలోని చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని మాజీ ఉప ముఖ్యమంత్రి ఘనపూర్ (స్టేషన్) శాసన సభ్యులు కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు.బుధవారం, సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ ఘనపూర్ (స్టేషన్) మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ మారుజోడు రాంబాబు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్లతో కలిసిఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి దేవాదుల ఎత్తిపోతల పథకంకింద భూసేకరణ ప్రక్రియ, పెండింగ్ పనుల పురోగతి, సాగునీటి సరఫరాపై నీటిపారుదలశాఖ అధికారులతో క్షుణ్ణంగా చర్చించి, సమీక్షించారు.ఈసంద ర్భంగా ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు మాట్లాడుతూ,దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు అత్యంత ప్రాధాన్యత కలిగినదని తెలిపారు ఈప్రాజెక్టు ద్వారానే ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని ఏడు మండలాలకు సాగుకు నీరు అందుతోందని, యుద్ధప్రాతి పదికన దేవాదుల ప్రాజెక్టు పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నది ప్రభుత్వ ఆలోచనని తెలిపారు.ప్రతి నెల సమీక్షిస్తూ పనులుత్వరితగతిన పూర్తయ్యేలా ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే గుర్తించి వాటిని పరిష్కరించాలన్నారు. మల్లన్నగండి లిఫ్ట్ - 1 లిఫ్ట్-2పనులను జులైలోగా పూర్తిచేసి సాగు నీరు అందించాలన్నారు. డిసెంబర్ లోపు అశ్వరావుపల్లి ప్రధాన కుడి కాలువ పనులు పూర్తి కావాలన్నారు.ఆర్ఎస్ ఘనపూర్ నుంచి నవాబ్ పేట ప్రధాన కాలువ సీసీ లైనింగ్ పనులు వెంటనే ప్రారంభించాలని అన్నారు.అన్ని డిస్ట్రిబ్యూటరీస్లలో మైనర్ కెనాల్స్లలో గుర్రపుడెక్క, చెత్త చెదారాలను తొలగించాలని, కెనాల్ లను బలపర్చాలని, రెగ్యులేటర్స్,షెటర్స్ఏర్పాటుచేయాలన్నారు.ఒకప్పుడు ఈప్రాంతం తీవ్రమైన కరువు ప్రాంతమని, దేవాదుల ప్రాజెక్టు చేపట్టిన తర్వాతనే సాగుకు,తాగునీటికి ఇబ్బందులు లేవని వెల్లడించారు.దేవాదులకు సంబంధించి పెండింగ్లో ఉన్న భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అధికారు లందరూ సమన్వయంతో పెండింగ్పనులన్నీ వేగంగా పూర్తిచేయాలని ఆదేశించారు. నీటి నిర్వహణకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు.ఈసమీక్ష సమావేశంలో ఎస్డీసీలు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, నీటి పారుదల శాఖ ఎస్ఈలు, ఈఈలు, డీఈలు, ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గ ఏజెన్సీ సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల కడుపు నింపేందుకే సన్నబియ్యం పంపిణీ

- ◆ మాజీఉపముఖ్యమంత్రి, ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి
- ◆ ప్రతి లబ్ధిదారులకు సన్నబియ్యం అందజేత
- ◆ సన్నబియ్యం పంపిణీ విప్లవాత్మక నిర్ణయం
- ◆ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ నవభూమి ప్రతినిది ఏప్రియల్ 9** పేదల కడుపు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టడం విప్లవాత్మక నిర్ణయమని మాజీఉపముఖ్య మంత్రి ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు.బుధవారం, మాజీ ఉప ముఖ్యమంత్రి, ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, ఘనపూర్ (స్టేషన్) మార్కెట్ కమిటీ ఛైర్మన్ లావణ్యలు ఘనపూర్ (స్టేషన్) నియోజక వర్గంలోని ఎస్సీ కాలనీలో సన్న బియ్యం లబ్ధిదారులు తాటికొండ యాదమ్మ ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈసందర్భంగా ఘనపూర్ (స్టేషన్)శాసనసభ్యులు మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా దేశంలోనేమొదటి సారిగా పేదలు కడుపునిండా అన్నం తినాలనే ఒక మంచి ఆలోచనతో ఎక్కడా లేని విధంగా ఆహార భద్రత కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ నెలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకుందన్నారు. ఇదొక విప్లవాత్మకమైన నిర్ణయమని. రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి ఈపథకంపై రూ. 13,500కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు.ఇంతకుముందు సన్న బియ్యం తినాలని ఉన్నప్పటికీ, ఆర్థిక స్థితిగతుల మూలంగా ఎందరో పేదలు దొడ్డు బియ్యం తింటున్నారని, అలాంటి వారి కోసం ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యాన్ని పంపిణితో, పేదల ఆశలను నెరవేరుస్తోందని వెల్లడించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,అర్హత గల ప్రతి పేదవాడికి నాణ్యత గల ఆహారాన్ని అందించడంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్నిచేపట్టిందనితెలిపారు.జిల్లాలో (335)రేషన్ దుకాణాల ద్వారా (1,61,264) అన్ని రేషన్ కార్డుల లబ్ధిదారులకు (3,151) మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని, ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఈకార్య క్రమంలో ఆర్డీఓ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.







# అంబేద్కర్ విగ్రహాలకు ప్రభుత్వమే అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహాలను అలంకరించాలి

### తెలంగాణ మాల మహానాడు ములుగు జిల్లా అధ్యక్షుడు ఎస్సీఎస్టీ మాని టరింగ్ మాజీ సభ్యు లు రాజమల్ల సుకుమార్



**మంగపేట, ఏప్రిల్ 9(నవభూమి):** ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ జయంతి సంద ర్భంగా జిల్లా అధికారి యంత్రంగం మండ లాలు గ్రామాలలో ఉన్న విగ్రహాలకు రంగులు విగ్రహా అ లంకరణను జిల్లా ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసే విధం గా జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారికి ఆదేశాలు ఇవ్వవలసిందిగా తెలంగాణ మాల మహానాడు ములుగు జిల్లా అధ్యక్షుడు ములుగు జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ కమి టీ మాజీ సభ్యులు రాజమల్ల సుకుమార్ జిల్లా కలెక్టర్ని కోరా రు.గతంలో కృష్ణ ఆది త్య కలెక్టర్గా పని చే సిన ఐదు సంవత్స రాల కాలంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అంబేద్కర్ విగ్రహా లకు అంబేద్కర్ జయంతి సంద ర్భంగా విగ్రహాలకు పెయింటింగ్ అలంక రణ చేయాలని డిపి ఓకి ప్రదేశాలను ఇచ్చి అధికారులు ఏర్పా టును చేయించినరూ ఆ మహనీయుని జయంతి ఇంకా ఏడు రోజులు ఉన్నందున మీరు డిపిఓకి ఆదే శాలు ఇచ్చి విగ్రహాల కు రంగులు అలంక రణ జరిగే విధంగా ఆదేశాలు ఇవ్వాల్సిం దిగా జిల్లా కలెక్టర్ ని కోరుతున్నాం అని అన్నారు.

# రేపు కలెక్టరేట్లో జిల్లా అభివృద్ధి సహకార మానిటరింగ్ కమిటీ దిశ సమావేశం

### జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత



**జనగామ నవభూమి ప్రతినిది ఏప్రియల్ 9** రేపు ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రధాన సమావేశం మందిరంలో దిశ (జిల్లా అభివృద్ధి సహకార మానిటరింగ్ కమిటీ) సమావేశమును వరంగల్ పార్లమెంట్ సభ్యుల ఆమోదంతో కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించబడుతుందని జిల్లా గ్రామీణఅభివృద్ధి అధికారి వసంత తెలిపారు.సంబంధిత గౌరవ ప్రజాప్రతి నిధులు సంబంధిత జిల్లా అధికారులు హాజరుకావాలని ఆమె కోరారు.

# జాతీయ ఆరోగ్య మిషన్ పోస్టుల జాబితాపై అభ్యంతరాలు తెలుపగలరు

### జిల్లా వైద్య శాఖాధికారి,మల్లిఖార్జున్ రావు



**జనగామ నవభూమి ప్రతినిది ఏప్రియల్ 9** జాతీయఆరోగ్యమిషన్ పోస్టులు ప్రకటించిన జాబితాపై అభ్యంతరాలు%శీ%టే ఈనెల 16వ తేదీలోగా తెలియజేయాలని జిల్లావైద్యశాఖ అధికారి మల్లికార్జున్ రావు తెలిపారు.జాతీయ ఆరోగ్య మిషన్ పోస్టుల భర్తీ కొరకు స్వీకరించిన దరఖాస్తుల జాబితాను జనగామ జిల్లా అధికారిక వెబ్ సైట్ హెచ్టీటీపిబీ//జనగాం.తెలంగాణ.గౌట్.ఇన్లో వైద్యశాఖఅధికారి కార్యాలయంలోను నోటీసు బోర్డుపై ఉంచడం జరిగిందని, అట్టి జాబితాకు సంబంధించిన అభ్యంతరాలు ఏమైనా ఉన్నట్లయితే తగిన ధ్రువ పత్రాలను జతపరిచి ఏప్రిల్ 16వతేదీన సాయంత్రం ఐదు గంటల లోపు వైద్య శాఖ అధికారి కార్యాలయంలో అందచేయాలన్నారు.

# మహిళా వృద్ధాశ్రమంలో వైద్యశిబిరం



**జనగామ నవభూమి ప్రతినిది ఏప్రియల్ 9** ప్రపంచ ఆరోగ్య దినం పురస్కరించుకుని ఓబుల్ కేశవాపూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ, జనగామసంయుక్తంగాకోమటిరెడ్డిసుశీలమ్మ వృద్ధాశ్రమములో వైద్య,కంటి పరీక్షల శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది.ఈశిబిరాన్ని కార్యదర్శి డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రం ప్రారంభిస్తూ వృద్ధులకు ఈవయసులో తరచూ ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వీటన్నిటికి భయపడకుండా తరచుగా సకాలములో ఆరోగ్య పరీక్షలు చేయించు కుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనిదీనికి పూర్తీ సహకారం ఉంటుందని సూచించడం జరిగింది.ఈకార్యక్రమములో జిల్లా వైద్య,ఆరోగ్యశాఖాధికారి డా.కావూరి మల్లిఖార్జున్ రావు పాల్గొని వృద్దాప్యములో కంటి చూపు మందగిస్తుందన్నారు, బి.పి., షుగర్, కీళ్ళ సమస్యలు, కాటరాక్ట్ వంటి సమస్యలు వస్తాయని వీటన్నిటికి భయపడకుండా పరీక్ష చేయించుకుని శస్త్ర చికిత్సలు కంటి అద్దాలు ప్రభుత్వసహాయంతోతీసుకోవాలని సూచించడం జరిగింది.అలాగే ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే దగ్గరలో ఉన్న ఓబుల్ కేశవాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును సంప్రదించాలని చెప్పడం జరిగినది. దీనికి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ తరపున పూర్తీ సహకారం అందిస్తామని చెప్పడం జరిగినది.ఈకార్యక్రమములో జిల్లా వైద్యఆరోగ్యశాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డా.రవీందర్ గౌడ్, వృద్ధాశ్రమము ఇంచార్జ్ డి.లక్ష్మన్ , జిల్లా సంక్షేమ అధికారిని శ్రీమతి ఫ్లోరెన్స్ , ఓబుల్ కేశవాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీ డా.వి.ప్రవీణ్ కుమార్ డా.బి.శ్రీతేజ, డా.మౌనిక, అప్తాల్మిక్ ఆఫీసర్,ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొనడం జరిగినది.ఈఆరోగ్య శిబిరములో 27 మంది వృద్దులకు ఆరోగ్య పరీక్షలు చేసి తగిన సూచనలు సలహాలతో పాటు అద్దాలు అందించుటకు ఏర్పాట్లు చేయడం జరిగినది.

### జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో

# జిల్లాను ముందంజలో ఉంచాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి





**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 9, నవభూమి ప్రతినిధి:** జిల్లాలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను మరింత బలోపేతం చేసి, ఆరోగ్య రంగాన్ని ముందుకు తీసుకెళ్లాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్లోని ప్రధాన సమావేశ మందిరంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ ( ఎం ఎల్ హెచ్ పి) తో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ (ఎ ఎ ఎం) కేంద్రాల్లో జరుగుతున్న ఆరోగ్య సేవలపై ఆయన సమీక్షించారు. గర్భిణీ స్త్రీల నమోదును 12 వారాల లోపు తప్పనిసరిగా పూర్తి చేయాలని, మొదటి రెండు చెకప్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుల వద్ద నిర్వహించాలి, మూడో, నాల్గవ చెకప్ల కోసం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్కు రిఫర్ చేయాలని సూచించారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహిస్తూ, ఆయుష్మాన్ కేంద్రాల్లో జరిగే సేవలను నాణ్యతతో ముందంజలో ఉంచాలని, జాతీయ ఆరోగ్య పథకాలన్నీ సేవల రూపంలో అందిస్తూ ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని సూచించారు.పుట్టిన తొలినాళ్ల నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ టీకాలు వేయించేందుకు చర్యలు తీసుకోవాలని, 30 ఏళ్ల పైబడిన వారందరికీ బీపీ, షుగర్, క్యాన్సర్ పర్యవేక్షణ పరీక్షలు చేయించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి ఒక్కరికి ఆరోగ్య బా కార్డ్ అకౌంట్ క్రియేట్ చేయాలని, జిల్లాను ఆరోగ్య రంగంలో రాష్ట్రవ్యాప్తంగా ముందంజలో నిలిపేందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రమీల, డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సారంగం, డీపీఎం నీలోహన, హెల్త్ ఎడ్యుకేటర్లు కె.వి.రాజు, గీత, డిడిఎం సౌమిత్, రాజ్ కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్ఎస్యుఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### ◆ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి



**మంగపేట, ఏప్రిల్ 09(నవభూమి):** ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ ఆదేశాల మేరకు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి సూచనల మేరకు ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంగపేట మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు బోడ జయరాజ్ ఆధ్వర్యంలో బుధవారం మంగపేట మండల కేంద్రం లోని వైస్సార్ విగ్రహం వద్ద ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిధిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి విచ్చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి, మండల కార్యదర్శి ఎంపెల్లి సమ్మయ్య, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఎంపెల్లి వీరస్వామి, ఎడ్ల నరేష్, యూత్ గౌరవ అధ్యక్షుడు జంగం భానుచందర్,పల్లె శోభన్, కాటూరి నాగయ్య,చందా మల్లయ్య, దాసరి ఎల్లయ్య, ఎల్ పి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి గుడి వార్షికోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

### మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే,కడియం.శ్రీహరి





**జనగామ నవభూమి ప్రతినిది ఏప్రియల్ 9** స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలో పెద్దమ్మ తల్లి గుడి వార్షికోత్సవ వేడుకలకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం ముఖ్యఅతిథిగాహాజరయ్యారు. ఈసందర్బంగా పెద్దమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. తల్లి ఆశీస్సులతో గ్రామస్తులు అందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.ఈకార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ

**మహాముత్తారం ఏప్రిల్ 9 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో బుధవారం శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ జరిగింది. మహాముత్తారం గ్రామానికి చెందిన తాటి వెంకటమ్మ బాలయ్య దంపతుల కుమారుడు తాటి రాణి- వెంకటేశ్వర్లు గుడి ఆవరణలో 1,20,000 రూ"లతో విగ్రహం సమకూర్చి ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ గొప్పతనాన్ని బహుజనుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ముందుకు వెళ్దామని గౌడ సంఘం సభ్యులు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు గడ్డం లింగయ్య, సభ్యులు తాటి లచ్చయ్య గౌడ్, మారగొని బాపుగౌడ్, ముక్కెర రాజయ్య గౌడ్, వేముల సమ్మయ్య గౌడ్, ముక్కెర రాజమల్లు గౌడ్, శ్రీపతి సురేష్ గౌడ్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, బుర్ర వెంకటేష్ గౌడ్, శ్రీరామ్ రమేష్ గౌడ్, తాటి బాపు గౌడ్, మార్క రాము గౌడ్, ముక్కెర చంద్రయ్య గౌడ్, వేముల మధు గౌడ్, మార్కా లింగయ్య గౌడ్, గడ్డం శేఖర్గౌడ్,గట్టు మల్లయ్య గౌడ్, కాసగోని శంకర్ గౌడ్ ముత్యాల సదువలి గౌడ్, పాలకుర్తి తిరుపతి గౌడ్, రాజేష్ గౌడ్, వేముల వెంకటేష్ గౌడ్ సుధాకర్ గౌడ్, ముక్కేర లచ్చన్నగౌడ్ మార్క శ్రీను గౌడ్ పాల్గొన్నారు.



### సుందరాజుపేట అభయాంజనేయ స్వామి

# నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**కాటారం,ఏప్రిల్ 9 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని సుంధరాజుపేట గ్రామంలో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ నూతన కమిటీ ని మంగళవారం రోజున సాయంత్రం గ్రామ పెద్దలు,గ్రామ ప్రజల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా కుంభం రమేష్ రెడ్డి,అధ్యక్షులుగా అయిత శంకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి గా పాగే రవి కుమార్,కోశాధికారిగా సంతోషం బాపురెడ్డి లను ఎన్నుకోగా ఉపాధ్యక్షులుగా దాసరి సదయ్య,మంతెన సతీష్, తోడ్ మాధవరెడ్డి,బొగిరి సమ్మయ్య,చీర్ల రాజయ్య (బాపురెడ్డి)లు,కార్యదర్శులుగా చిట్యాల శశికుమార్,తోడే అనిల్,చిట్యాల ప్రభాకర్,కోట రమేష్,తోట రాజు కుమార్,ఏళ్లంకి వెంకన్నలు, సంయుక్త కోశాధికారులుగా కన్నీరు స్వామి,కుంభం సురేష్,తోడే రవీందర్ లు,ప్రచార కార్యదర్శిగా కుంభం రవీందర్,సహాయ ప్రచార కార్యదర్శులుగా చిలుముల అశోక్,గొడిసెల సాయి కిరణ్,బొల్లి రామయ్య లను ఎన్నుకున్నారు.కార్యవర్గసభ్యులు గా తోడే సుధాకర్,బొక్కల తిరుపతి,ఉప్పల తిరుమల,మొగుర్ల రాణాప్రతాప్,చల్ల రాజేశం, చిట్యాల చేంద్రయ్య,పాగే సమ్మయ్య,పెద్ది లక్ష్మయ్య, పాగే



మల్లయ్య,దాసరి సత్యం,పాగే రంజిత్ కుమార్,జాంబుల పోచయ్య,చల్ల రత్నాకర్,చీర్ల లక్ష్మారెడ్డి,తాల్లపల్లి శంకరయ్య,సమ్మయ్య,చిట్యాల చిరంజీవి,తాళ్ళ రవీందర్,బోగిరి శేఖర్,అయిత బాపు రెడ్డి,బద్ది సాంబయ్య,బీసుల మనోహర్, కుంభం స్వామి లను ఏకగ్రీవంగా గ్రామస్థుల సమక్షంలో ఎన్నుకున్నారు.

### మహబూబాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో స్ఫూర్తి కుటుంబం-తెలంగాణ

# ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు









**మహబూబాబాద్ టౌన్ ఏప్రిల్ 09, నవభూమి:** మహబూబాబాద్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో స్ఫూర్తి కుటుంబం-తెలంగాణ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులు చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్టీసీ డిపో మేనేజర్ శివ ప్రసాద్ హాజరయ్యారు. అన్నదానం పరం దానం జల దానం తత్ పరయిఅన్నం ఇవ్వడం కంటే నీరు అందించడం గొప్పదని, చలివేంద్రం ఏర్పాటు నిస్వార్థ సేవగా, మనిషిగా మన బాధ్యతను గుర్తు చేస్తుందని ఈ సందర్భంగా అన్నారు.చలివేంద్రం ముందు కులం, ధనిక-పేద తేడా లేకుండా అందరికీ సమాన సేవలు అందుతాయని, చేతిలో కోట్లు పట్టుకున్నవారైనా, చిల్లర కోసం వెతికేవారైనాఅందరికీ ఒకే గౌరవం. ఇక్కడే మానవత్వం అసలైన రూపం కనిపిస్తుందని స్ఫూర్తి కుటుంబం సభ్యులు తెలిపారు.ఆధ్యాత్మిక విశ్వగురువు, సైంటిఫిక్ సెయింట్ శ్రీశ్రీశ్రీ గురువిశ్వస్ఫూర్తి ఆశీస్సులతో జరిగే ఈ సామాజిక కార్యక్రమంలో భాగంగా, స్ఫూర్తి కుటుంబం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వేసవిలో చలివేంద్రాలు నిర్వహిస్తున్నారు. మత, ప్రాంత భేదాలు లేకుండా, వేసవి తాపంతో దాహార్తులైన వారికి స్వచ్ఛమైన తాగునీరు అందించడం ఈ కార్యక్రమ లక్ష్యం. తెలంగాణ వ్యాప్తంగా ఈ చలివేంద్రాలు చాలా సంవత్సరాలుగా కొనసాగుతున్నాయి.ఈ చలివేంద్రాలలో శుభ్రత, పవిత్రతకు ప్రాధాన్యత ఇస్తారు. బయటి వారితో కాకుండా, ఆశ్రమ వాలంటీర్లు షిఫ్ట్‌లలో పనిచేస్తూ నీటిని అందిస్తారు. దీనివల్ల దాహం తీరడమే కాకుండా ఆత్మీయ అనుభవం కూడా కలుగుతుంది. నీరు తాగినవారు దాని మధురత్వాన్ని ప్రశంసిస్తూ, గురువుగారి ఆధ్యాత్మిక శక్తి వల్లే ఇది సాధ్యమని చెబుతున్నారు.శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి నినాదం మానవతో రక్షతి రక్షితాః స్ఫూర్తితో, భక్తులు మానవత్వాన్ని ఆచరణలో చూపిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జి శ్రీ కొంపెల్లి వెంకటేష్, స్ఫూర్తి కుటుంబ సభ్యులు జీ. శ్యామ్ సుందర్, భవిరి శెట్టి శ్రీనివాసరావు, భవిరి శెట్టి రాజేశ్వరరావు, బీ. వెంకన్న, ఎం. రాంబాబు పాల్గొన్నారు.

# ఆర్ఆర్యు కంగన్ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**స్టేషన్ ఘన్పూర్,నవభూమి ఏప్రిల్ 09** డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు, మార్కెట్ డైరెక్టర్, షాపు యజమాని నీల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ యూత్ నాయకుడు నీల వీరస్వామి ఆధ్వర్యంలో బుధవారం ఆర్ ఆర్ యు కంగన్ హాల్,గార్మెంట్స్ను నూతనంగా ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై ఆర్ ఆర్ యు కంగన్ హాల్,గార్మెంట్స్ ను ప్రారంభించారు. ఈకార్య క్రమంలో షాప్ యజమానులు నీల వెంకటేశ్వర్లు, నీల వీరస్వామి, ముదిరాజ్ మహసభజిల్లాఅధ్యక్షుడునీలగట్టయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి బూర్ల శంకర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షు డు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, నీల వెంకటే శ్వర్లు,చింత ఎల్లయ్య, గోనెల రాజయ్య,నీల శ్రీధర్, గోనెల ఎల్లయ్య, గోనెల వెంకన్న, నీల నరసింహులు, నీల సోమన్న, నీల శ్రీధర్, నీల రఘు, గోనెల అనిల్, పిట్టల సత్యనారాయణ, సింగపురం వెంకటయ్య, గోనెల ఉపేందర్,నీల రాజకుమార్, గాండ్ల రాజు,నీల సాంబరాజు,సింగపురం ఎల్లయ్య, గోనెల అనిల్, మునిగల సంపత్, గోనెల డబ్బారాజు,చింటూతదితరులుపాల్గొన్నారు.



# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

## కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఏపీఎం అప్పారావు



**మంగపేట, ఏప్రిల్ 09(నవభూమి):** సెర్ప్ డి ఆర్ డి ఎ ఆధ్వర్యంలో మంగపేట మండలం లో రబీ సీజన్ కి సంబంధించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగపేట మండలంలో ని వాడగూడెం, పూరేడుపల్లి, మల్లూరు, తొండ్యాల లక్ష్మీపురం,కోమటిపల్లి ఐదు ఐకేపీ కొనుగోలు కేంద్రాలను బుధవారం మండల ఏపీఎం కాల్వ అప్పారావు ప్రారంభించారు. ఏపీఎం మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పరచిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని వరి ధాన్యం అమ్ముకోవాలని తెలియజేయడం జరిగింది. మధ్య దళారుల దగ్గర మోసపోవద్దని తెలియజేసినారు. ప్రభుత్వం నిర్ణయించిన సన్న రకం 2320 రూపాయలు, దొడ్డు రకం 2300 రూపాయలు ఇస్తున్నారని చెప్పినారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకానికి 500 రూపాయలు బోనస్ కల్పిస్తున్నారని ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో సిసి లు మల్లీశ్వరి,జనార్దన్, శ్రీను, కమిటీ సభ్యులు, రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి,సాదీ ముభారక్ చెక్కులను వెంటనే మంజూరు చేయాలి

## సమాచారం కోసం సబ్ కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తు



**కాటారం,ఏప్రిల్ 9 నవభూమి ప్రతినిధి:**కాటారం డివిజన్ లోని కాటారం,మహ ముత్తారం,మహదేవ పూర్,పలిమెల,మళహార్ మండలాల పరిధిలో గత సంవత్సరం 2024 జనవరి నుండి ఇప్పటివరకు కల్యాణలక్ష్మి, సాదీ ముబారక్ చెక్కులను లబ్ది దారులకు ఇవ్వలేదని,వెంటనే అప్లై చేసుకున్న లబ్దిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను మంజూరు చేయించి,ఇవ్వాలని కాటారం గ్రామ నివాసి రామిల్ల రాజబాపు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు.లక్ష రూపాయల నగదుతో పాటుగా తులం బంగారం కూడా ఇస్తామని ప్రజలను తప్పు దోవ పట్టించి గద్దె నెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది దాటిన లబ్ది దారులకు చెక్కులను మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశాడు.ఇప్పటికైనా కల్యాణలక్ష్మి, సాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకుతక్షణమే మంజూరు చేయించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని,ఈ ప్రాంతం నుండి ఎమ్మెల్యే గా గెలిచి కీలకమైన మంత్రి పదవిలో కొనసాగుతున్న ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును డిమాండ్ చేశాడు.

# జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సాహితీ

**జనగామ నవభూమి ప్రతినిది ఏప్రియల్ 9** జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారిగా సాహితి బుధవారం నూతన బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.



# అత్యాచారం కేసులో నిందితునికి 20 ఏళ్ల జైలు శిక్ష,15 వేల జరిమానా

**మహాముత్తారం ఏప్రిల్ 9 నవభూమి:** మహముతారం మండలం నిమ్మగూడెం గ్రామానికి చెందిన గౌరవేణి అర్జున్, వయస్సు 27, కులం ఎస్టీ కోయ అను అతడు 2020 వ సంవత్సరంలో మండలానికి చెందిన ఒక మైనర్ యువతని అత్యాచారం చేసినందుకు అతనిపై అత్యాచారం మరియు ఫోక్సో చట్టం కింద అప్పటి అడవి ముత్తారం పోలీస్ స్టేషన్ ఎస్సై రాజు కేసు నమోదు చేయగా అప్పుడు కాటారం డిఎస్పీగా ఉన్న ప్రస్తుత అడిషనల్ ఎస్పీ భూపాలపల్లి జిల్లా బి.కిషన్ సార్ కోర్టులో చార్జ్ షీట్ ఫైల్ చేసినారు. కేసు విచారణలో నిందితుడు గౌరవేణి అర్జున్ పై నేరం రుజువు అయినందున భూపాలపల్లి జిల్లా కోర్టు న్యాయమూర్తి పి.నారాయణబాబు నిందితునికి 20 సంవత్సరంల జైలు శిక్ష మరియు 15,000 రూపాయలు జరిమాన విధిస్తూ తీర్పు ఇవ్వనైనది. ఇట్టికేసులో జిల్లా కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విష్ణువర్ధన్ రావు వాదనలు వినిపించగా కోర్టు లైసనింగ్ ఆఫీసర్ జి. వెంకన్న ఎఎస్ఐ ఆధ్వర్యంలో కోర్టుకానిస్టేబుల్ కె.రమేష్ సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే నిందితుడికి శిక్ష విధించడంలో సమర్థవంతంగా పనిచేసిన అప్పటి దర్యాప్తు అధికారిని, కేసు ట్రయల్ లో భాగంగా సాక్షులను సకాలంలో ప్రవేశపెట్టడానికి కృషి చేసిన ప్రస్తుత కాటారం డి.ఎస్.పి రామ్మోహన్ రెడ్డి, సిఐ నాగార్జున రావు, అడవిముత్తారం ఎస్ఐ పి. మహేందర్ కుమార్లను, పిపి, కోర్టు లైజని%శీ%గ్ ఆఫీసర్, కోర్టు పిసిలను ఎస్పీ అభినందించినారు.

# మాల మహానాడు గ్రామ అధ్యక్షుడిగా బలిజ హరీష్



**స్టేషన్‌ఘన్పూర్, నవభూమి ఏప్రిల్ 09** మాల మహా నాడు గ్రామ అధ్యక్షునిగా బలిజ హరీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మండలంలోని తాటికొండ గ్రామంలో బుధవారం తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని విజయ వంతం చేయడానికి సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి మాల మహానాడు నూతన గ్రామ కమిటీని ఎన్ను కోవడం జరిగింది. మాల మహానాడు గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బలిజ హరీష్, ఉప అధ్యక్షుడిగా బొల్లం నాగరాజు,ప్రధాన కార్యదర్శిగా సానాది క్రాంతి రణదేవ్,కార్యదర్శిగా ఎద్దు రాజు కోశాధికారిగా తాటి అనిల్, కార్యవర్గ సభ్యులుగా పులి రవి, గునిగంటి శ్రీకాంత్, మన్యాల మహేందర్, ఉబ్బని అజయ్, గూటం శేఖర్, మ్యాకల రంజిత్, చింతపండు సురేష్,ఎద్దు కిరణ్లను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈకార్యక్రమంలో కుల పెద్ద మనుషులు బొల్లం యాదగిరి, బలిజ రాజు, స్టేషన్ఘనపూర్ మాల మహానాడు మండల అధ్యక్షుడు మొగ్గంకృష్ణంరాజు,జిల్లాకన్వీనర్ చింతపండు చంద్రమౌళి ,మన్యాల మల్లేష్, ఉబ్బని రాజు, ఎద్దు శ్రీనివాస్, మన్యాల చంద్రయ్య, మన్యాల చంద్రమౌళి, మొగ్గం సురేష్, కొంద్ర వెంకటమల్లు, రొడ్డ రాజు, బలిజ రాజు,ఎద్దుమల్లేష్,తలగంపల నాగరాజు పాల్గొనడంజరిగింది. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శిలు మాట్లాడుతూ ఏప్రిల్14న జరుగు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు సహకరించాలని కోరారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపనను విజయవంతం చేయండి

**మహాముత్తారం ఏప్రిల్ 9 నవభూమి:** మహాముత్తారం మండలంలోని పోచంపల్లి గ్రామంలో తేదీ: 11-4-2025 శుక్రవారం రోజున ఉదయం గం" 8-16 ని"లకు శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం జరుగుతుందని ప్రతిష్టాపనచార్యులు బ్రహ్మశ్రీ కాగితపు వెంకటాచార్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని చుట్టుపక్కల గ్రామాల ఆంజనేయస్వామి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని పోచంపల్లి శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ భక్త బృందం కోరారు.

# విద్యుత్ ప్రమాదాలకు చెక్ పెట్టేందుకే ఎల్‌సి యాప్

## స్పష్టం చేసిన విద్యుత్ శాఖ ఎస్.ఈ. వేణుమాధవ్




**జనగామ సవభూమి ప్రతినిది ఏప్రియల్ 9** టిజిఎన్.పిడిసిఎల్. ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ప్రమాదాలకు చెక్ పెట్టాలని ఎల్.సి.(లైన్ క్లియర్)యాప్ ప్రవేశపెట్టిందనివిద్యుత్ శాఖ ఎస్.ఈ.వేణు మాధవ్ తెలిపారు.కలెక్టర్ కార్యాలయంలో టిజిఎన్.పిడిసిఎల్. ఆధ్వర్యంలో విద్యుత్ప్రమాదాలనివారణకు తీసుకుంటున్న చర్యలపై శాఖ అధికారులు, సిబ్బందితో అవగాహన సమావేశం నిర్వ హించారు.విద్యుత్ ప్రమాధాలపై రూపొందించిన యాప్ను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సిబ్బందికి అవగాహన పరిచారు. అనంతరం సిబ్బందితో యాప్ వినియోగించే తీరు అవగాహన పరచడం కాకుండా, సందేహాలను నివృత్తి చేశారు.ఈసందర్భంగా విద్యుత్ శాఖ ఎస్.ఈ. మాట్లాడుతూ. జిల్లాలో 78 సబ్ స్టేషన్లు ఉన్నాయన్నారు.ఎల్.సి.యాప్ ద్వారా ప్రతి ఒక్కరూపూర్తిగా అవగాహన పొందాలన్నారు. ఎల్.సి. తీసుకునేటప్పుడు యాప్ పూర్తి స్థాయిలో నింపుతూ ఫోటోలను అప్ లోడ్ చేయాలన్నారు. సిబ్బంది పేర్లు నమోదు చేయాలన్నారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.అప్పుడే ప్రమాదాలు తగ్గుతాయని, అందుకే విద్యుత్ శాఖ అధికారులను, సిబ్బందిని అప్రమత్తంగా ఉంచేందుకు,ప్రమాదాలనునివారించేందుకు ఎల్.సి.యాప్రూపొందించడం జరిగిందన్నారు.అధికారులు, సిబ్బంది మాత్రమే బాధ్యతతో విద్యుత్ పనులు చేయాలన్నారు. శాఖలో సమిష్టి కృషితో ఇప్పటికే ప్రమాదాలు తగ్గు ముఖం పట్టాయని, సిబ్బంది పనితీరుకు నిదర్శనమన్నారు.ప్రమాదాలు వాటిల్ల కుండా ముందస్తు చర్యలలో భాగమే ఈ యాప్ అన్నారు. అలాగే సిబ్బంది పనితీరు మరింతగా పెంచి పారదర్శకత పెంచుతూ సమర్ధవంతంగా జవాబుదారితనంతో పని తీరు రాబట్టేందుకు, ప్రమాదాలకు సమూలంగా చెక్ పెట్టేందుకు ఈ యాప్ సిబ్బందికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఈఅవగాహన కార్యక్రమంలో విద్యుత్ శాఖ డి.ఈ.లు రాంబాబు, లక్ష్మీనారాయణ రెడ్డి విజయ్ కుమార్ ఎం ఆర్.టి, టెక్నికల్ డి ఈ గణేష్, ఏ.డి.ఈ.లు, ఏ.ఈ.లు, లైన్ మెన్స్, శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని దేశాన్ని కాపాడుకుందాం

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవళి

**మహాముత్తారం ఏప్రిల్ 9 నవభూమి:** మహాముత్తారం మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం కనుకునూరు, యత్నారం, సింగంపల్లి గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగాన్ని దేశ సమగ్రతను కాపాడుకునేందుకే కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. అందులో భాగంగానే జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ అభియాన్ నినాదంతో ముందుకు వెళ్తున్నామన్నారు. రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం హక్కులను కాపాడుకుంటూ, మహాత్మాగాంధీ శాంతి, అహింస సిద్ధాంతాలను పాటిస్తూ, అంబేద్కర్ చూపిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ నడుస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడవలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళ అధ్యక్షురాలు ధరంసోత్ సుజాత, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# భాజపా ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

## భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రాంమోహన్ రెడ్డి



**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 09** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ పాలకుర్తి మండల శాఖ క్రియాశీల సభ్యుల సమావేశానికి బీజెపి మండల అధ్యక్షులు మారం రవి కుమార్ అధ్వర్యంలో..ముఖ్య అతిధిగా భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రాంమోహన్ రెడ్డి బుధవారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ..ఏప్రిల్ 06 నుంచి భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాలు ఏప్రిల్ 22వ తారీకు వరకు అనేక కార్యక్రమాలను అంబెడ్కర్ జయంతి కార్యక్రమాలు,స్వచ్ఛ భారత్, గావ్ చలో బస్తీ చలో,అనేక కార్యక్రమాలు నిర్వవహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దుంపల సంపత్, మండల ప్రధాన కార్యదర్శులు వేల్పుల దేవరాజు, పెనుగొండ సోమేశ్వర్, కొడిశాల యాదగిరి, బీజేవైఎం జిల్లా నాయకులు పూజారి మహేష్,గిరిజన మోర్చ మండల అధ్యక్షలు లకావత్ రవి,బోనగిరి శ్రీనివాస్,బూత్ ఆధ్యక్షులు చిక్కుడు అశోక్,బెల్లి సతీష్,యాదగిరి, కొమురయ్య,బాధావత్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో సీసీ రోడ్ల పనులు ప్రారంభం



**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 09** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో గల విస్నూర్ రోడ్డులో ఇంటర్నల్ సిసి రోడ్డు పనులను మండల కాంగ్రేస్ నాయకులు బుధవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి భైరు భార్గవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కామరపు సునీల్,పెనుగొండ రమేష్,పన్నీరు వెంకన్న ,మండల నాయకులు పాల్గొన్నారు.

# చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు భూ సేకరణపై నేడు జాదురావుపేటలో గ్రామసభ



**కాటారం,ఏప్రిల్ 9 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని వీరాపూర్,జాదురావు పేట,రఘుపల్లి గ్రామాలలో గురువారం రోజున చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు లో భాగంగా భూ సేకరణ పై గ్రామస్థులతో గ్రామసభ నిర్వహిస్తున్నట్లు కాటారం తహసీల్దార్ నాగరాజు ఒక ప్రకటనలో తెలియజేసాడు.జాదురావుపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం రోజున ఉదయం 10.30 గంటలకు గ్రామసభ ఉంటుందని మూడు గ్రామాల ప్రజలు హాజరు కావాలని,ప్రధాన కాలువల త్రవ్వక పనుల గురించి, భూ నిర్వాసితుల సమస్యల పై చర్చించడం జరుగుతుందని తెలిపారు.కావున వీరాపూర్, జాదురావుపేట,రఘుపల్లి గ్రామాల ప్రజలు ఇట్టి గ్రామసభలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుప గలరని తెలియజేశాడు.గ్రామసభ నిర్వాహణకు సంబంధించిన నోటీసు లను గ్రామ కార్యదర్శులకు అందజేసినట్లు తెలిపారు.కాలువల ద్వారా 45-39 ఎకరాల భూ సేకరణ పై గ్రామస్థులతో గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఎన్ఎస్యుఐ ఫార్మేసన్ డే శుభాకాంక్షలు

**జనగామ నవభూమి ప్రతినిది ఏప్రియల్ 9** ఎన్ఎస్యుఐ ఫార్మేసన్ డే పురస్కరించుకుని జిల్లాఅధ్యక్షులు, ఆర్టీఏ సభ్యులు చిలువేరు అభిగౌడ్ బుధవారం ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా పట్టణ అధ్యక్షులు కార్తీక్, నియోజకవర్గ మద్దూరు మండల అధ్యక్షులు రితీష్ గౌడ్ నియోజకవర్గ అధ్యక్షులు అరవింద్ రెడ్డిల ఆధ్వర్యంలో ఫార్మేషన్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు ఆర్టీఏ మెంబర్ చిలువేరు అభి గౌడ్పాల్గొనిమాట్లాడారు.మద్దూరుమండలం దూల్మిట్ట గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మద్దూరు మండల మాజీ జడ్పీటిసి గిరికొండల్ రెడ్డి, ప్రస్తుత చేర్యాల మార్కెట్ చైర్మన్ వెంకన్న దంపతులు, యువజన జిల్లా ఉపాధ్యక్షులు కమలాకర్లతో పాటు సీనియర్ నాయకులు పాల్గొని జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి ప్రయాణికులకుపాదాచార్లకుపండ్లు,స్వీట్లను పంపిణీ చేయడం జరిగింది. ఎన్ఎస్యుఐ ఆవిర్భావ దినోత్సవ గొప్పదనం




గురించి ఆర్టీఏ మెంబర్ చిలువేరు అబిగౌడ్ వివరించడం జరిగింది.ఈకార్యక్రమంలో జిల్లానాయకులుఅజయ్కుమార్,అజయ్,కార్తీక్ సతీష్,ప్రేమ్,నాని,హరీష్,శివ,ఏశ్వంత్, సంతోష్ మరికొందరు పాల్గొన్నారు.

## వల్మిడి దేవాలయ ప్రతిష్టను

# భంగం కలిగించిన ఆలయ అధికారులు

- వాల్మీడీ గ్రామ ప్రజలు,భక్తులు ఆగ్రహం
- బీఆర్ఎస్ వల్మిడి తాజా మాజీసర్పంచ్ కత్తి సైదులు



**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 09** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ వల్మిడి తాజా మాజీ సర్పంచ్ కత్తి సైదులు ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా వల్మిడి మాజీ సర్పంచ్ కత్తి సైదులు మాట్లాడుతూ..మనభూమి పుణ్యభూమి ఎంతోమంది కవులకు నిలయం మన పాలకుర్తి ప్రాంతం,రామాయణాన్ని రచించిన వాల్మీకి జన్మించిన ధన్యభూమి మన ప్రాంతం,ఆది కవి పాలకుర్తి సోమనాథుడు జన్మించిన ప్రాంతం మన ప్రాంతం,భాగవతాన్ని రచించిన పోతన మహత్యుడు జన్మించిన పుణ్యభూమి మన ప్రాంతం,అలాంటి ప్రాంతంలో నాడు వల్మిడి దేవాలయంలోని విగ్ర ప్రతిష్టను అవమానించారు, నేడేమో సీతారాముల కళ్యాణం పేరుతో నకిలీ టోకెన్స్ (కళ్యాణం టికెట్స్) పేరుతో సీతారామ భక్తులను అవమానించారు.వాల్మీడీ దేవస్థానంలో వేలకోట్ల రూపాయలతో వెచ్చించి పురాతనమైన ఆలయాన్ని సుందరవణంగా,మరో భద్రాద్రిగా తీర్చిదిద్దిన దైవ సమానులైన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఆహ్వానం పంపకపోవడం మేం ఖండిస్తున్నాం అని,నకిలీ కళ్యాణం టికెట్లు జారీ చేసిన వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ..ఈ విషయంపై మేము దేవాలయ కమిషనర్కు జిల్లా కలెక్టర్ కు,పోలీసు ఉన్నతాధికారులకు కంప్లైంట్ చేస్తాం అని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వల్మిడి గ్రామ పెద్దలు, దేవస్థాన చైర్మన్లు గ్రామ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ తెలంగాణ ఆత్మగౌరవాన్ని అకాశమంత

# ఎలుగెత్తి చాటిన గొప్ప వ్యక్తి

**హనుమకొండ నవభూమి :** తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని అకాశమంత ఎలుగెత్తి చాటిన వ్యక్తి కేసీఆర్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ జన సమీకరణ కోసం మండల ఇన్చార్జీలు గుజ్జ గోపాల్ రావు, ఇండ్ల నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. కాగా, సమావేశంలో మధ్యలో దయాకర్ రావు



కేటీఆర్కు ఫోన్ చేసి రజతోత్సం సమావేశం కోసం దిశ నిర్దేశం చేయాలని కోరారు. ఈ మేరకు కేటీఆర్ మాట్లాడుతూ.. స్వతంత్రం వచ్చిన 78 ఏళ్ల చరిత్రలో మన తెలుగు రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలుగా పుట్టి 25 ఏళ్ల పాటు కొనసాగుతున్నవి రెండు పార్టీలేనని తెలిపారు. అందులో ఒకటి తెలుగుదేశం. రెండోది బీఆర్ఎస్ అన్నారు.బీఆర్ఎస్ 24 ఏళ్లు పూర్తి చేసుకోని 25 ఏటా అడుతుపెడుతున్న సందర్భంగా వరంగల్లో జరుగబోయే 25 ఏళ్ల రజతోత్సవ సభను గతంలో జరిగిన సభల కన్న గొప్పగా చేపట్టాలన్నారు. రాష్ట్రం మొత్తానికి ఒక సందేశాన్ని ఇచ్చే విధంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో నందనం సొసైటీ వైస్ చైర్మన్ చందర్ రావు, సొసైటీ డైరెక్టర్లు కుమార్, భూపాల్ రెడ్డి, మాజీ జడ్పీ కోఆప్షన్ మెంబర్ ఉస్మాన్, వైస్ ఎంపీపీ తంపుల మోహన్, మాజీ సర్పంచులు సురేశ్, స్వామి, సదానందం, కొంరయ్య, మాజీ ఎంపీటీసీ రాజు, మాజీ జిల్లా అత్మకమిటీ డైరెక్టర్లు దేవేందర్, రాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కుమార్, నాయకులు అశోక్, రఘువంశీ, రాజు, చంద్, లక్ష్మణ్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.